సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

పేజీలు : 8

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 287 పేజీలు: 8 ఆదివారం 2 -3-2025 వెల: 5/రూ -

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

# రాష్ట్రాభివృద్ధి కోసం పరుగులు తీస్తున్నా.. తీయిస్తున్నా

బడ్జెట్‌లో బడుగుల సంక్షేమానికి ప్రాధాన్యం

64 లక్షలమందికి పెన్షన్లు.. ఏటా 33 వేలకోట్లు

జూన్‌లోగా డీఎస్సీ భర్తీ ప్రక్రియ పూర్తి

మే నెల నుంచి తల్లికి వందనం అమలు

3 విడతల్లో రైతులకు అన్నదాత సుఖీభవ

20 వేల కి.మీ. గుంతల రోడ్లు బాగు చేశాం

చిత్తూరు జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు

జీడీ నెల్లూరులో సామాజిక పెన్షన్ల పంపిణీ



గంగాధర నెల్లూరు, :'అడవి పందులు పంటల్ని నాశనం చేసినట్లు.. ఐదేళ్ల పాటు వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రానికి అప్పులిచ్చే పరిస్థితి కనిపించడం లేదు. రాష్ట్రాభివృద్ధి కోసం నేను పరిగెత్తడంతో పాటు అధికారులనూ పరుగులు తీయిస్తున్నా. నాయకులనూ భాగస్వాములను చేస్తున్నా' అని ముఖ్యమంత్రి



2లో

## నిర్బంధ హిందీని అడ్డుకుంటా!

**జన్మదిన వేడుకల్లో స్టాలిన్ శపథం**

చెన్నై, :నిర్బంధ హిందీ అమలును వ్యతిరేకిస్తూ మాతృభాష తమిళాన్ని కాపాడుకునేందుకు పోరాడుతానని డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం స్టాలిన్ తన జన్మదిన వేడుకల్లో శపథం చేశారు. 73వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్టాలిన్ పార్టీ కార్యాలయం అన్నా అరివాలయంలో శనివారం మధ్యాహ్నం మంత్రులు, పార్టీ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. "రాష్ట్ర హక్కుల కోసం పోరాడుదాం.. ఏ రూపంలో వచ్చినా నిర్బంధ హిందీని వ్యతిరేకిద్దాం, తమిళభాషను కాపాడుకుందాం" అంటూ తమిళంలో అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

## 100 జిల్లాల్లో పీఎం ధన ధాన్య కృషి

**2025-26 బడ్జెట్ వెబినార్‌లో ప్రధాని వెల్లడి**

న్యూఢిలీ : వ్యవసాయాభివృద్ధికీ, రైతు సంక్షేమానికీ తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. దేశంలో వ్యవసాయ సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అందుకే, దేశంలోని తక్కువ పంట దిగుబడి, ఉత్పాదకత ఉండే వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం అందించేందుకు



మిగతా 2లో



## 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు..?

హైదరాబాద్: ఈ నెల 12వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. 12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. మార్చి చివరి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం కలవనుంది.



## రేవంత్‌రెడ్డివి దివాలాకోరు వ్యాఖ్యలు

గ్యారెంటీలు, హామీలపై మాట్లాడరెందుకు?

కాంగ్రెస్‌లో, ప్రజల్లో సీఎంపై వ్యతిరేకత

కప్పిపుచ్చడానికి నాపై, బీజేపీపై నిందలు

రాష్ట్ర ప్రాజెక్టుల కోసం ఎంతో నిబద్ధతతో

పనిచేస్తున్నా: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, :పాలన వైఫల్యాలు, పార్టీలో, ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే సీఎం రేవంత్‌రెడ్డి తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, కేంద్రాన్నీ బద్నాం చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. అసహనం, బాధ్యతారాహిత్యంతో రేవంత్ చేసిన ఆరోపణలు ఆయన దివాలాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, రేవంత్‌పై అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టమవుతోందని పేర్కొన్నారు. తననో, బీజేపీనో బ్లాక్‌మెయిల్ చేయడం లేదా

2లో

# సైనిక్ స్కూల్ తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్



దేశానికే రోల్ మోడల్‌గా నిలవాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష

స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్ ఆవిష్కరణ

31న స్కూల్‌ను ప్రారంభించనున్న సీఎం

హైదరాబాద్: సైనిక్ స్కూళ్ల తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను కూడా దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని, క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో పోలీస్, యూనిఫామ్ సర్వీస్ ఉద్యోగుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నెలకొల్పాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. స్కూల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్టు ప్రకటించారు. స్కూల్ యూనిఫామ్ నమూనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శి శ్రీధర్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్

- మిగతా 2వ పేజీలో



## మూడు గంటలపాటు పరీక్షలు

కడప రిమ్స్‌లో పోసాని 'ఆపసోపాలు'

ఏమీ లేదని తేల్చిన వైద్యులు

ఆస్పత్రిలో ఉంచనక్కర్లేదని వెల్లడి

2లో



## సద్గురుతో ఒకే వేదికపై డీకే

బెంగళూరు, :మహాశివరాత్రి వేడుకల్లో ఈషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్‌తో కలసి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వేదిక పంచుకోవడం కాంగ్రెసలో కలకలం రేపుతోంది. హాసన్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సహకారశాఖ మంత్రి రాజణ్ణ శనివారం మీడియాతో మాట్లాడుతూ..

ప్రజల అస్త్రం

ఆదివారం
2 -3-2025

# రాష్ట్రాభివృద్ధి కోసం పరుగులు తీస్తున్నా.. తీయిస్తున్నా

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు అన్నారు. శనివారం చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరులో ఆయన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ కాలనీలో గీత కార్మికుడు వాసు, దళితవాడలో వసంతమ్మ ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందించారు. దళితవాడలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్ద స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం రామానాయుడుపల్లె వద్ద ఏర్పాటు చేసిన టీడీపీ కార్యకర్తల సమావేశంలోనూ ప్రసంగించారు. 'రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. పెన్షన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లను ఖర్చు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలో కూడా ఇంత పెద్దమొత్తంలో ఖర్చు చేయడం లేదు. అమరావతిలో ఉంటున్నా టెక్నాలజీ ద్వారా రాష్ట్రంలో ఎవరెక్కడ ఎలా పనిచేస్తున్నారో క్షణాల్లో తెలుసుకుంటున్నా. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇళ్ల వద్ద నుంచే ప్రజలు సేవల్ని పొందవచ్చు' అని అన్నారు.

**9 నెలల్లో 12.9 శాతం వృద్ధిరేటు**

'వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎన్నో బాధలు పడ్డారు. వారి ముఖాల్లో నవ్వు కనిపించలేదు. కూటమిని అధికారంలోకి తెచ్చారు. ఈ 9 నెలల్లో ప్రజలు సంతోషంగా ఉన్నారు. ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నాం. 12.9 శాతం వృద్ధిరేటు సాధించాం. కేంద్రంతో కలిసి చేసే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మ్యాచింగ్ గ్రాంట్‌ను ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యమిచ్చాం. రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వ పాలన సాగుతోంది' అని అన్నారు.

**రాజముద్రతో పాసుపుస్తకాలు**

'జూన్‌లోగా డీఎస్సీ భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తాం. పాఠశాలలు మళ్లీ తెరిచేలోగా పోస్టింగ్‌లు కూడా ఇచ్చేస్తాం. గత ప్రభుత్వంలో జగన్ తన ఫొటోలతో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. వాటిని రద్దుచేసి త్వరలో రైతులకు రాజముద్రతో పుస్తకాలను అందించనున్నాం. రాష్ట్రంలో 20వేల కిలోమీటర్ల గుంతల రహదారుల్ని బాగు చేశాం. వైసీపీ హయాంలో రోడ్లపై గుంతలతో ఇంటికి సురక్షితంగా చేరుతామనే నమ్మకం ఉండేది కాదు. ఇప్పుడు ప్రశాంతంగా ప్రయాణిస్తున్నారు. ఇద్దరికి మించి పిల్లల్ని కనండి. భవిష్యత్తులో పిల్లలే మనకు ఆస్తి. అందుకే నేను ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికివందనం కింద ఏడాదికి రూ.15 వేల చొప్పున అందిస్తానని చెప్పా. మే నెల నుంచి తల్లుల ఖాతాల్లో ఈ డబ్బులు జమవుతాయి' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'రైతులకు సాగు ఖర్చు కోసం కేంద్రం ఇప్పటికే రూ.6 వేలను అందిస్తుండగా.. మేం రూ.14 వేలు జత చేసి మొత్తంగా రూ.20వేలు ఇస్తాం. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో అందిస్తాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్‌లో నిధుల్ని కేటాయించాం. చిత్తూరు-తచ్చూరు హైవే సమీపంలో పారిశ్రామిక వాడ కోసం 2వేల ఎకరాలను సేకరించాలని కలెక్టర్‌కు చెప్పాను. బయటి ప్రాంతాల నుంచి పెద్ద కంపెనీలను తీసుకొచ్చి ఇక్కడ నిరుద్యోగ సమస్య తీరుస్తాం' అని చంద్రబాబు అన్నారు.

**త్యాగాలు చేసిన వారిని గుర్తుంచుకుంటాం**

టీడీపీ కోసం త్యాగాలు చేసినవారిని ఎప్పుడూ గుర్తుంచుకుంటామని చంద్రబాబు అన్నారు. టీడీపీ శ్రేణులు ఇష్టానుసారంగా కాకుండా నాయకత్వం కింద పనిచేయాలని సూచించారు. గంగాధరనెల్లూరు పర్యటనలో భాగంగా రామానాయుడుపల్లె సమీపంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'టీడీపీ కార్యకర్తలు మరో పార్టీలోకి వెళ్లరు, వెళ్లలేరు. మనది మొదటినుంచీ కేడర్ ఆధారిత పార్టీ. అందుకే క్లస్టర్, యూనిట్ బూత్ విధానం తీసుకొచ్చాం. ఆన్‌లైన్ సభ్యత్వానికి మంచి స్పందన వచ్చింది. 1.02కోట్ల మంది సభ్యత్వం తీసుకున్నారు' అని చెప్పారు. మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# 100 జిల్లాల్లో పీఎం ధన ధాన్య కృషి

పీఎం ధన ధాన్య కృషి యోజన పథకానికి శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. దేశవ్యాప్తంగా తొలుత ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. 2025-26 బడ్జెట్‌కు సంబంధించి వ్యవసాయం-గ్రామీణాభివృద్ధిపై ఏర్పాటుచేసిన వెబినార్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన వ్యవసాయ సంబంధ కార్యక్రమాలను ముందుగా మొదలుపెట్టాలని అధికారులను కోరారు. ప్రస్తుతం దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తి పెరిగిందని, అయినప్పటికీ దేశీయ వినియోగంలో 20% ఇప్పటికీ దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు. ప్రజల్లో పోషకాహారంపై అవగాహన పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ఆహార ధాన్యాలు, పాడి పరిశ్రమ, మత్స్య ఉత్పత్తులు మరింత పెరగాల్సి అవసరం ఉందన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి యోజన ద్వారా రైతులకు దాదాపు రూ.3.75 లక్షల కోట్లు అందించామని గుర్తు చేశారు. గత పదేళ్ల క్రితం వ్యవసాయ ఉత్పత్తి దాదాపు 265 మిలియన్ టన్నులు ఉండేదని, అదిప్పుడు 330 మిలియన్ టన్నులకు పెరిగిందని తెలిపారు. ఉద్యానవన ఉత్పత్తి 350 మిలియన్ టన్నులను దాటిందని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఐసీఏఆర్ ఆధ్వర్యంలో 2,900కి పైగా కొత్త రకాల పంటలను అభివృద్ధి చేశామన్నారు. అయితే, కొత్త రకాలు రైతులకు అందుబాటులో ధరలో ఉంచేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రపపంచ కారా?నాగా భారత్..**

ప్రపంచ కారా?నాగా భారత్ అవతరిస్తోందని, ఉత్పాదక రంగ హబ్‌గాను మారుతోందని మోదీ ప్రకటించారు. ఇకనెంత మాత్రం భారత్ శ్రామికశక్తి కాదని..అది ప్రపంచ శక్తిగా మార్పు చెందుతోందని తెలిపారు. 'న్యూస్ ఎక్స్ వరల్డ్' చానల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీలో శనివారం ఏర్పాటుచేసిన సదస్సులో (ఎన్ఎక్స్‌టీ) మోదీ ప్రసంగించారు. 'వోకల్ ఫర్ లోకల్' అనే తన విధానం ఫలితాలను ఇస్తోందని, మన దేశ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నాయన్నారు. "21వ శతాబ్ద భారత్‌ను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. మనదేశాన్ని సందర్శించాలని కోరుకుంటోంది" అని తెలిపారు. "ప్రపంచ ఆహార సరఫరాల గొలుసులో అత్యంత నమ్మకమైన, సౌకర్యవంతమైన భాగస్వామిగా భారత్ అవతరించింది" అని మోదీ అన్నారు.

# సైనిక్ స్కూల్ తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్

సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ (ఆపరేషన్స్) స్టీఫెన్ రవీంద్ర, ఐజీ రమేశ్, ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీఐజీ రెమా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**31న యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభం**

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 31న ప్రారంభించనున్నారు. ఈ స్కూల్‌లో 50 శాతం సీట్లు యూనిఫామ్ సర్వీస్ ఉద్యోగుల పిల్లలకు రిజర్వ్ చేశారు. మిగిలిన 50 శాతం సాధారణ పౌరుల పిల్లలకు ఇస్తారు. సీఎం ఆదేశాల మేరకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ నేతృత్వంలోని అధికారుల బృందం గత రెండు నెలలుగా ఈ పాఠశాల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసింది. అవసరమైన అనుమతులు, సిబ్బంది నియామకం, ఇతర మౌలిక సదుపాయాలు పూర్తి చేశారు.

# రాజ్యాంగమే మనల్ని ఏకతాటిపై నిలుపుతోంది

భారతీయులను ఏకతాటిపై నిలుపుతున్నది రాజ్యాంగమేనని ఆర్థిక వేత్త డాక్టర్ నరేంద్ర జాదవ్ అన్నారు. 75 సంవత్సరాలుగా మన రాజ్యాంగం మరింత బలంగా మారిందని, అందరూ దానికి కట్టుబడి ఉంటున్నారని చెప్పారు. శనివారం ఆయన ఏవీ కళాశాలలో జస్టిస్ కొండా మాధవరెడ్డి స్మారకోపన్యాసంలో '55 సంవత్సరాల రాజ్యాంగ నిర్మాణం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాత్ర' అనే అంశంపై మాట్లాడారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా అంబేద్కర్ చేసిన ప్రసంగ పాఠాన్ని ప్రతి భారతీయుడూ చదవాలని, ఆయన ఆ ప్రసంగంలో ఎన్నో హెచ్చరికలూ చేశారన్నారు. ముగ్గురు అమెరికన్ విద్యావేత్తలు వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, ఒక దేశ రాజ్యాంగం సరాసరి జీవితకాలం 17 సంవత్సరాలని తేల్చారన్నారు. కానీ మన దేశ రాజ్యాంగం బలంగా మారి 144 కోట్ల మంది ప్రజలను ఏకం చేస్తోందన్నారు. 'మన రాజ్యాంగానికి 75 ఏళ్లు అవుతుంటే 55 ఏళ్లు అంటున్నారేంటని అడగొచ్చు. 1946%-%1950 వరకూ రాజ్యాంగ నిర్మాణం కోసం విధానసభ పనిచేసిందనే అందరూ చెబుతారు. కానీ ఇది అర్ధసత్యమే. వాస్తవానికి భారత రాజ్యాంగం 55 సంవత్సరాల ప్రక్రియ ఫలితం. మన రాజ్యాంగ రచనకు 1895లోనే బీజం పడింది. అందుకే 55 ఏళ్ల భారత రాజ్యాంగ నిర్మాణమని చెబుతున్నాన'ని వివరించారు. దీనికి బ్రిటీష్ పాలకులు, మన దేశ నాయకులు ఏకకాలంలో ఎవరికి వారు పనిచేశారన్నారు. 1946లో రాజ్యాంగ ప్రక్రియ కోసం విధానసభ ఏర్పడిన తరువాత వారు కలిసి పనిచేశారన్నారు. 1895 నుంచి మొత్తం జరిగిన 12 ప్రయత్నాల్లో ఎక్కువ వాటిలో కనిపించిన వ్యక్తి అంబేద్కర్ మాత్రమేనని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాణానికి మొదటి ప్రయత్నం అనిబిసెంట్ నేతృత్వంలో 1895లో జరిగిందన్నారు. అంబేద్కర్ తన 26 ఏళ్ల వయసులోనే సౌత్‌బరో కమిటీ ముందు వాదనలు వినిపించారన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేస్తూ స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం వంటి వాటిని స్పష్టంగా నిర్వచించారన్నారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందుతున్నవారిని పరాన్నజీవులుగా సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడం మానవత్వాన్ని తగ్గించడమేనన్నారు.

# రేవంత్‌రెడ్డివి దివాలాకోరు వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

బెదిరించినంత మాత్రాన ఆయనపై వచ్చిన వ్యతిరేకత తగ్గిపోదని స్పష్టం చేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడం వల్లే కొన్ని పథకాలు అమలు చేయలేకపోయామని కిషన్‌రెడ్డి ఆరోపించారు. పదేళ్లలో తెలంగాణలో కేంద్రం అమలు చేసిన సుమారు 10 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు సంబంధించి రెండుసార్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చానని గుర్తుచేశారు.

**రాష్ట్ర ప్రాజెక్టులకు సహకరించా..**

కేంద్ర మంత్రులను తాను బెదిరిస్తున్నట్లు రేవంత్ చేసిన ఆరోపణలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రేవంత్‌పై కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే అజ్ఞానులం కాదని అన్నారు. ఖాళీ పాత్రలే పెద్ద శబ్ధం చేస్తాయని.. రేవంత్ తాటాకు చప్పుళ్లకు భయపడనని చెప్పారు. ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను అమలు చేయకుండా కేంద్రంపై, తనపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, పది పంటలకు బోనస్‌తో పాటు 2024 డిసెంబరు లోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీలపై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులకు రూ.1.66 లక్షల కోట్లు ఇవ్వాలని రేవంత్ తనను కోరారని.. మరి ఆ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ఆయనెంత కేటాయించారని ప్రశ్నించారు. డిసెంబరు 12న సీఎం రేవంత్‌రెడ్డి తనకు రూ.1.66 లక్షల కోట్ల ప్రాజెక్టుల ప్రతిపాదనల లేఖ ఇచ్చారని కిషన్‌రెడ్డి తెలిపారు. సీఎం ప్రస్తావించిన అంశాలపై సంబంధిత మంత్రులకు తాను ఉత్తరాలు రాశానని.. ఆ కాపీలను రేవంత్‌కు పంపించానని వెల్లడించారు. తాను నిబద్ధతతో పనిచేస్తున్నా.. ప్రాజెక్టులను అడ్డుకుంటున్నానని రేవంత్ వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. రెండున్నర నెలల్లోనే రూ.1.66లక్షల కోట్లకు సంబంధించిన ప్రాజెక్టులన్నీ మంజూరవుతాయా..? అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్‌రోడ్డు(ఆర్ఆర్ఆర్) భూసేకరణకు రూ. 2,585కోట్లు జమచేయాలని 2024 జనవరి 1న లేఖ రాసినా ఎందుకు స్పందించలేదని నిలదీశారు. త్వరలోనే ఆర్ఆర్ఆర్ మొదటి దశ క్యాబినెట్‌కు వెళుతుందని వెల్లడించారు. రెండోదశ పనులను తామే చేసుకుంటామని రేవంత్ ప్రకటించి, ఇప్పుడు మాట మారుస్తున్నారని అన్నారు. "గతంలో ప్రతిపాదించిన మెట్రో రెండో దశ రూట్ మ్యాప్ సమగ్రంగా లేదని, తాము కొత్త ప్రతిపాదనలు ఇచ్చే వరకు దానిని ఆపాలని 2024 జనవరి 4న సీఎం ఢిల్లీ వచ్చి కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురీకి లేఖ ఇచ్చారు. తొలి ప్రతిపాదనను రద్దుచేయించిన రేవంత్ ప్రభుత్వం, కొత్త ప్రతిపాదనను 2024 అక్టోబరు 26న ఆమోదించింది. సొంత ప్రాజెక్టు ప్లానింగ్, ఆమోదానికే మీకు 10 నెలలు పట్టింది. కానీ, మూడు నెలల్లోనే కేంద్రం దీనిని ఆమోదించలేదని, నేను అడ్డుకున్నానని ఎలా విమర్శిస్తారు..? మెట్రో పనులను కేంద్రం కొనసాగిస్తుంది. మీ ముఖం చూసో, నేను అడ్డుకుంటున్ననో పనులు ఆగవు" అని కిషన్‌రెడ్డి చెప్పారు.

జనాభా లెక్కల తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. పునర్విభజనకు కమిటీ ఏర్పాటవుతుందని, అది మేధావులతో పాటు సీఎం రేవంత్ సలహా కూడా తీసుకుంటుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు జరుగుతున్నప్పుడు రాజకీయ నాయకులు వెళ్లి ఆటంకం కలిగించవద్దని కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, కొంతమంది తమను ప్రశ్నించారు కాబట్టే బీజేపీ ఎమ్మెల్యేలను అక్కడికి పంపించామని కిషన్‌రెడ్డి వివరించారు.

# సద్గురుతో ఒకే వేదికపై డీకే

(మొదటి పేజీ తరువాయి)

డీకే ఎలా వేదిక పంచుకుంటారని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ గురించి ఆయన ఏం మాట్లాడారో తన కంటే ఆయనకే బాగా తెలుసన్నారు. అటువంటి వారితో వేదిక పంచుకోవడంపై శివకుమార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై డీకే సోదరుడు డీకే సురేశ్ బెంగళూరులో స్పందిస్తూ, శివకుమార్ రహస్యంగా ఎవరినీ కలవరని అన్నారు. ప్రధాని మోదీతో భేటీ అయ్యే ముందు కూడా పార్టీ అధిష్ఠానానికి సమాచారం ఇచ్చారని తెలిపారు. కోయంబత్తూరులో ఈషా కార్యక్రమానికి హాజరవుతున్నట్టు ముందుగానే అధిష్ఠానానికి తెలిపారని వెల్లడించారు. స్వయంగా సద్గురు ఇంటికి వచ్చి ఆహ్వానించినందు వల్లే తమ కుటుంబం ఆ కార్యక్రమానికి హాజరైనట్టు ఆయన చెప్పారు. కాగా, సద్గురుతో శివరాత్రి వేడుకల్లో పాల్గొనడాన్ని డీకే సమర్థించుకున్నారు. "హిందువుగా పుట్టా ను, హిందువుగానే మరణిస్తా" అని వ్యాఖ్యానించారు.

# 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు.?

(మొదటి పేజీ తరువాయి)

కాగా, తెలంగాణ సర్కార్ శనివారం.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలను ప్రారంభించనుంది. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు-మొదటి విడతలో 50 బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు, 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు, 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా సీఎం శంకు స్థాపన చేయనున్నారు. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇదిలా ఉండగా, ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు.

హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని.. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# మూడు గంటలపాటు పరీక్షలు

రాజంపేట/కడప, :కడప రిమ్స్‌లో నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళీ నానా 'ఆపసోపాలు' పడ్డారు. గుండెలో నొప్పి అని ఒకసారి.. కడుపునొప్పి అంటూ ఇంకోసారి.. కేన్సర్ కావచ్చునని మరోసారి వైద్యులను టెన్షన్ పెట్టారు. చివరకు.. పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని వైద్యులు తేల్చేశారు. వైసీపీ హయాంలో చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌ను, వారి కుటుంబసభ్యులను తీవ్ర పదజాలాలతో దూషించిన కేసులో పోసానికి కోర్టు 14రోజుల రిమాండ్ విధించింది. తనకు గుండెలో నొప్పిగా ఉందని శనివారం మధ్యాహ్నం జైలు సూపరింటెండెంట్ మల్‌రెడ్డికి తెలియజేశారు. వెంటనే పోసానిని రాజంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఈసీజీ, రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసీజీలో స్వల్ప తేడా ఉండటంతో కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ గుండెలో నొప్పిగా ఉన్నదంటే పరీక్షలు చేశారు. అంతా నార్మల్‌గా ఉందని తేలింది. స్కానింగ్‌లో కిడ్నీలో చిన్న సైజు రాయి ఉన్నట్టు గుర్తించారు. అది మాత్రలతో కరిగిపోతుందని వైద్యులు తెలిపారు. ఇటీవల కేన్సర్ ఉందనే అనుమానంతో టెస్ట్ చేయించుకున్నానని, మళ్లీ చెకప్ చేయాలనగా, వైద్యులు టెస్ట్‌లు చేసి ఎలాంటి ఆరోగ్య సమస్యలూ లేవని తేల్చారు. ఇలా మూడు గంటలకుపైగా పరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రిలో ఉంచి వైద్యసేవలు అందించాల్సిన అవసరం లేదని వైద్యులు తేల్చడంతో.. తిరిగి రాజంపేట సబ్‌జైలుకు తరలించారు. కడుపునొప్పి, ఛాతీలో నొప్పిగా ఉందంటే కడప రిమ్స్‌కు తీసుకువెళ్లామని, అతనికి ఆరోగ్య సమస్యలేమీ లేవని వైద్యులు చెప్పారని రైల్వేకోడూరు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన కేవలం నాటకం ఆడారని విమర్శించారు. కాగా, శనివారం ఉదయం ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి సబ్‌జైలుకు వచ్చి పోసానిని ములాఖత్‌లో కలిశారు. రెండు ములాఖత్‌ల పరిమితి ముగియడంతో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును అనుమతించలేదు. దీంతో ఆయన సబ్‌జైలు వద్ద హల్‌చల్ సృష్టించారు.

**నిర్బంధ హిందీని అడ్డుకుంటా!**

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలా ఉండగా జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన ఓ సుదీర్ఘ లేఖ రాశారు. ఆ లేఖలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో హిందీని నిర్బంధంగా అమలు చేయాలని కుట్ర పన్నుతోందని, నియోజకవర్గాల పునర్విభజన పేరుతో రాష్ట్రంలోని లోక్‌సభ స్థానాలను తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఎప్పుడో విడుదల చేయాల్సిన విద్యా సంబంధిత నిధులను కూడా నిలిపివేసిందని, ఇలా కేంద్రం రాష్ట్రాన్ని ముప్పుతిప్పలు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.



3

సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

ప్రజల అస్త్రం

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రకాశం - బాపట్ల

ఆదివారం 2 -3-2025

# అయ్యా నాయకుల్లారా ఓ అబాగ్యూరాలికి పింఛన్ ఇప్పించండి

## పొదిలి బుగ్గచలం నీళ్ల ట్యాంక్ దగ్గర పింఛన్ అందని ఓ మానసిక దివ్యాంగురాలు

## చిన్న వయసు గల పాపకు మూడు నెలలుగా అందని పింఛన్

## చేతులు,కాళ్ళు సహకరించవు మంచానికే పరిమితమైన మానసిక దివ్యాంగురాలు

## ఆ పాపను చూస్తే మనస్సున్న మనిషి ఎవరైనా ఆమే.. ధీనస్థితికి కరగాల్సిందే

## అమ్మ, నాన్న లేనిదే ఆ పాపకు బ్రతుకే లేదు

## తన బిడ్డను ఆదుకోవాలని కంటతడి పెట్టిన పాపా తల్లి, తండ్రులు

(పొదిలి అస్త్రంన్యూస్ ): కూటమి ప్రభుత్వంలో అందరికి న్యాయం జరుగుతుందని అన్ని కుల మత వర్గాల వారు భావించి కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు.కూటమి ప్రభుత్వంలో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆశా పడ్డారు. బంగారు భవిష్యత్ ఉంటుందని కొందరు కలలు కన్నారు. కాని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కొందరి జీవితాలలో చీకటిని నింప్పింది. కొందరి కళలను విలలు చేసింది.అలాంటి సంఘటనే పొదిలిలో చోటుచేసుకుంది. ఇటీవల వివిధ కేటగిరిలకు చెందిన వారి పింఛన్లు ఏరి వేత కార్యక్రమం మొదలైంది. అందులో కొన్ని అనర్హులైన వారి పింఛన్లు తొలగించడం జరిగింది. అంతవరకు బాగానే ఉన్నది కాని పొదిలి బుగ్గచలం వాటర్ ట్యాంక్ దగ్గర నివాసం ఉంటున్న మానసిక దివ్యాంగురాలు ప్రమీల పింఛన్ ను నిలిపి వేశారు. ఆ పాపకు గత వైసీపీ ప్రభుత్వంలో మరియు కూటమి ప్రభుత్వంలో కూడ పింఛన్ వస్తుంది.కాని ఏమైందో ఏమో ఏ కారణం చేత తొలగించరో తెలియదు కాని ఆ పాపకు పింఛన్ తొలగించారు. అధికారులను అడిగితే పొంతనలేని సమాధానం చెబుతున్నారని ప్రమీల తల్లి, తండ్రులు చెబుతున్నారు.ఒకటవ తేదీ రాగానే తెల్లవారిసరికి పింఛన్ పంపిణీలో ఫొటోలకు పోజులిచ్చె నాయకులకు ఈ పాప పింఛన్ ఎందుకు తొలగించరో పట్టించుకోవడంలేదు. ఏది ఏమైనా ప్రమీల ధీనా ఘాదచూస్తే మాత్రం మనసున్న మనిషిఅనేవాడు ఎవ్వరైనా చలించల్సిందే. ఎందుకంటే ఆపాప మానసిక దివ్యాంగురాలు. నడవటానికి కాళ్ళు సహరించావు, మంచినీళ్లు త్రాగాలన్న, అన్నం తినాలన్న మరొకరి సహాయం కావాలి. ఆపాపను కూలి పనిచేసుకునే తల్లి, తండ్రులు కంటికి రెప్పలాకాపాడుకుంటున్నారు. తల్లి, తండ్రులు లేక పోతే ఆమే బ్రతకడంకూడ కష్టమేనని చెప్పాలి. ఆమే మానసిక



వికలాంగురాలు కావడంతో నెలవారీ మందులు వాడాల్సి ఉంటుంది. ఆ మందులే నెలకు 5వేలు పైనే ఉంటుందని పాప పోషణ భారమైందని తల్లి, తండ్రులు నాగులూరి వెంకటేశ్వర్లు, నందినీలు కన్నీటి పర్వంమయ్యారు.పొదిలి కూటమి ప్రభుత్వం నాయకులు, మున్సిపాలిటీ అధికారులు ఒక్క సారి ఆ పాప ధీనాఘాధను ఆలకించి పింఛన్ వచ్చేటట్లు చూడాలని పాపా తల్లి, తండ్రులతోపాటు, పట్టణ వాసులు కోరుతున్నారు.



# మహిళలు,చిన్నారుల రక్షణే పోలీసుల ధ్యేయం

## పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్

## నిర్వహించిన ఎస్సై మాధవరావు

**హనుమంతునిపాడు అస్త్రం ప్రతినిధి :** మహిళలు, చిన్నారుల రక్షణే తమ ధ్యేయమని హనుమంతుని పాడు ఎస్సై కె. మాధవరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ లో శనివారం ఎస్సై మాధవరావు మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఓపెన్ హౌస్ నిర్వహించారు. విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వారు వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ విషయాలపై వివరించారు.మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీస్ ఆయన తెలియజేశారు.మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్: 9121102266 తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ త్యాగాలను మరువలేము

## చదలవాడ బాలగురయ్య,పందిటి మోహన్



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ త్యాగాలను ఎన్నటికీ మరువలేమని ఏడిపిఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు.ప్రతినెలా ఒకటో తేదీ అంబేద్కర్ ని స్మరించుకునే కార్యక్రమంలో భాగంగా ఒంగోలు బస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కనిగిరి ఎంపీపీ దొంతులూరి ప్రకాశం, అంబేద్కర్ రిస్ట్ పాప బత్తిన నారయ్య చేతుల మీదుగా పూల అలంకరణ చేశారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు చెరుకూరి చిన్న కాశయ్య, మాలల ఐక్యవేదిక నాయకులు కలవకూరి శాంతరాజు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ,సుధాకర్,మురహరి వెంకటేశ్వర్లు,రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి కొండ చిన్నయ్య, జర్నలిస్ట్ కుందుర్తి వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ ధర్మేందర్,బొట్టు శ్రీను, పలుకూరి భాస్కర్, కాంట్రాక్టర్ దిలీప్, లిబరేషన్ పార్టీ ప్రకాశం జిల్లా కన్వీనర్ దమ్ము కేశవులు, సుభాష్, కల్లు వెంకట్ నారాయణ రిటైర్డ్ వీఆర్వో వెలుగొండయ్య కొటికల సురేంద్ర పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతకానికి వ్యక్తి మృతి

కనిగిరి అస్త్రం ప్రతినిధి : మండలంలోని పునుగోడు గ్రామంలో విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మహాశివరాత్రి పండుగ సందర్భంగా అభయ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద వేసిన ఫ్లెక్సీలను పండుగ అనంతరం వాటిని తొలగిస్తుండగా ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన టీవీ నరసయ్య ప్రమాదానికి గురైమృతి చెందారు. సమాచారం అందుకున్న కనిగిరి ఎస్ ఐ టి శ్రీరామ్ ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అర్హత కలిగిన లబ్ధిదారులను పెన్షన్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి అస్త్రం న్యూస్: అర్గత కలిగిన లబ్ధిదారులను గుర్తించి నూతన పెన్షన్ల జారీకి ప్రభుత్వం చొరవ చూపాలని మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు. శనివారం ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి నగర్ కాలనీలో పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హత పొంది నూతన ప్రభుత్వం ఏర్పాటుకు ముందు ఆరు నెలల నుండి పెన్షన్లు మంజూరును నిలిపి వేసిన విషయం విదితమే అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఇప్పటికి 8 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ నూతన పెన్షన్లను మంజూరు చేయలేదని అర్హత కలిగిన లబ్ధిదారులుకి నూతన పెన్షన్ల మంజూరు లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. పెన్షన్ లే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా గా ఉందని అటువంటి వారికి ప్రభుత్వం చొరవ చూపి నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేసినట్లయితే వారి కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడినట్లుగా ఉంటుందనిన్నారు. త్వరితగతిన పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డయాలసిస్ పెన్షనర్ల విషయంలో ప్రభుత్వం వారికి వస్తున్న పెన్షన్లు



నిలిపి అర్హతపై విచారణ చేస్తున్నారని అయినప్పటికీ పెన్షన్లు ఇస్తూ విచారణ జరిపి ఉంటే, అనర్హులను గుర్తించి వారికి పెన్షన్ నిలిపి వేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి పెన్షనర్ల విషయంలో చాలా జాగ్రత్తగా మరియు స్పష్టంగా చర్యలు తీసుకొని తక్షణమే పెన్షనర్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

# విజయనగరం ఎంపీని కలిసిన ఆకుపాటి

పామూరు, స్వర్ణ సాగరం, అస్త్రం ప్రతినిధి: విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కొప్పల్లి సురేష్ లను ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మిత్రబృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను వివరించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు.






# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలి

**చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి :** పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం బేటి బచావో-బేటి పడావో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు లలో భాగంగా ఐ సి డి ఎస్, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదర్ ఉన్నిషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ దేవ కృపావరం, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ లు మాట్లాడారు. ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, లింగ సమానత్వం లింగ వివక్షత నేరాలు పై, పిల్లల్ని రక్షించే చట్టం , గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ పై వివరించారు. మగపిల్లలు ఆడపిల్లల్ని గౌరవించాలనీ. చిన్నతనం నుంచి మంచి విలువ నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని, ఆడపిల్లల పైన స్త్రీల పైన జరుగుతున్న దాడుల వారికి ఉండబడిన హక్కులను స్కూల్ పిల్లలకు వివరిస్తూ నేడు సమాజంలో ఆడపిల్లలకు జరుగుతున్నటు వంటి లింగ సమానత్వం, లింగ వివక్షతకు, హింసలకు గురి కాకుండా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను వారికి పెంపొందించుకునే విధంగా వారిలో ఆత్మశైర్యాన్ని పెంచడంతో పాటు ఈ విధంగా మీరు సిద్ధం కావాలన్నారు. ఇది ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజున మొక్కల నాటాలని కోరారు. కిషోర్ బాలికల చేత సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అధ్యాపకబృంద%శీ%, విద్యార్థినీ విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవాల సందర్భంగా ఆటల పోటీలు

కనిగిరి అస్త్రం ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాల సందర్భంగా కనిగిరి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటు కార్యక్రమం, సైకిల్ ర్యాలీ, పుట్టినరోజు వేడుకలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవాలు ఈనెల 1నుండి 8వరకు జరగనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల్ని రక్షించే చట్టం గురించి, వాటి గురించి వివరించడం జరుగుతుందన్నారు. మగ పిల్లలు ఆడపిల్లల్ని గౌరవించాలని, ఉమెన్ హెల్ప్ లైన్ 181, వంటి చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. పట్టణంలోని ఎన్జీవో కాలనీ అంగన్వాడీ సెంటర్ లో అధికారుల తో మ్యూజికల్ చైర్ వంటి కార్యక్రమం లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సరోజిని,సూపర్ వైజర్ సుమతి , అంగన్వాడీ సిబ్బంది ఎస్.సుజాత, జి. సత్యవతి, రవికుమారి,మల్లీశ్వరి,విష్ణుప్రియ,అంకమ్మ పాల్గొన్నారు.

## బాలసుబ్రమణ్యం ను మర్యాదపూర్వకంగా కలసిన ఉత్సవ కమిటీ



రాజంపేట అస్త్రం ప్రతినిధి : రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్ర మణ్యం ను ఉత్సాహ కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం చైర్మన్ మండల నాయకులు ,ఉత్సవ కమిటీ చైర్మన్ జ్యోతి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ , నిత్యపూజకొన శివ పార్వతుల సేవ చేయటానికి సహకరించిన నాయకులు బాలసుబ్రమణ్యంకి, ఇంచార్జి మంత్రి సవితమ్మకి దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి కి,కడప రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహణ కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ కి , టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి అండ్లూరి నాగమునిరెడ్డి , పార్లమెంట్ బీసీ అధికార ప్రతినిధి , మూలపల్లి రాజశేఖర్ యాదవ్ , మండల సీనియర్ నాయకులు కాడే , చెంచయ్య నాయుడు , రాజంపేట టీడీపీ అసెంబ్లీ అధికార ప్రతినిధి కడి తం , రామమోహన్ నాయుడు బాలినేని సుబ్బారాయుడునాయుడు,పార్ల శ్రీనివాసులుయాదవ్ పాల్గొన్నారు .

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు

### ఆర్ కె వలి, షేక్ నాయబ్ రసూల్





చంద్రశేఖరపురం : అస్త్రం ప్రతినిధి: ముస్లిం సోదర సోదరీమణులకు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ నాయబ్, రసూల్ ,ఆర్ కె వలి, పవిత్ర రంజాన్ పండుగ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ మాసం ప్రారంభమైనదని రంజాన్ మాసపు నెలవంకను చూసిన ముస్లిములు చెన్నా పెద్ద స్త్రీ పురుషులందరూ 30 రోజులపాటు ఉపవాస దీక్షలు అలాగే తెల్లవారుజామున 5 గంటల లోపు భోజన పానీయాలు తీసుకొని సాయంత్రం 6 గంటల 30 నిమిషాల వరకు ఎలాంటి ఆహార పానీయాలు తీసుకోకుండా మనసును అల్లా పై ఉంచి ఉపవాసాలు ఉంటారని అలాగే ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అల్లాహు దీవెనలు ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.





# ఎట్టకేలకు మోక్షం దళితుల మోహాల్లో ఆనందం

### ఇచ్చిన హామీ నెరవేర్చిన డోల .. దళిత గ్రామంలో ఆనందహేళ

### పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాలాంజనేయులు





మద్రిపూడి అస్త్రం ప్రతినిధి: అభివృద్ధికి ఆమడ దూరంలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన ఓ గ్రామం నేడు ఆనంద డోలికల్లో తేలియాడుతోంది. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి. తమ గ్రామాన్ని గుర్తించండి మహాప్రభో అంటూ గ్రామస్తులు అనేకమంది ప్రజాప్రతినిధులు అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన కనికరించే నాథుడే కరువయ్యాడు. ఆ దేవుని శాపమో లేక తాము చేసుకున్న పాపమో మా బతుకులు ఇంతే అంటూ నిరాశలో కొట్టుమిట్టాడుతున్న ఆ గ్రామస్తులకు గత శాసనసభ ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చిన నేత వద్ద తమ సమస్యను, తమ గ్రామంలో నెలకొన్న ఇబ్బందులు, తాము పడుతున్న వెతలు అతని ముందు ఏ కరువు పెట్టారు.దీంతో ఆ నేత నేను అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీని గ్రామస్తులు మనస్ఫూర్తిగా స్వీకరించలేకపోయారు. నేతలు వస్తున్నారు హామీలు ఇస్తున్నారు వెళ్తున్నారు మా బతుకులు ఇంతే అనే భావనలో ఉండగా హామీల నేతను కాదు చేతల నేతను అని నిరూపించారు డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి. నాడు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ గ్రామ అభివృద్ధికి పునాదులు వేసేందుకు వచ్చిన నేతను గ్రామస్తులు మనస్ఫూర్తిగా అభినందిస్తూ హృదయపూర్వక స్వాగత్సుమాంజలు తెలిపారు.పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా పేదల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నామని తెలిపారు. మద్రిపూడి మండలం గార్లపేట గ్రామంలో శనివారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోని ప్రతిపాదనలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. గార్లపేటలో సిమెంటు రోడ్డు కావాలని ప్రజలు కోరారని, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఈ రోడ్డును మంజూరు చేసి త్వరగా నిర్మించామని మంత్రి తెలిపారు. సిమెంట్ రోడ్డుతో పాటు గ్రామంలో అవసరమైన విద్యుత్తు సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు. శివరాత్రి రోజున వీధి దీపాలు వెలిగించి గ్రామస్తులలో నిజమైన పండుగ సంతోషాన్ని నింపామని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. గ్రామంలో తాగునీటి సమస్యకు మూడేళ్లలో శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రకటించారు. కమ్యూనిటీ హాల్ కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, త్వరలోనే దానిని కూడా నిర్మిస్తామని తెలిపారు. స్థానికంగా ప్రజలకు ఏ అవసరము ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని మంత్రి స్పష్టం చేశారు. అర్హులందరికీ ఇల్లు మంజూరు చేస్తామని, ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధి కోసం అర్హులకు పశువులను కూడా ఇప్పిస్తామన్నారు. అర్హులైన పశుపోషకులకు గోకులం షెడ్లు ఇస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో బిపిటి బియ్యంతో విద్యార్థులకు భోజనం పెడతామన్నారు. స్థానికంగా ఉన్న చిన్నారుల కోసం మినీ అంగన్వాడి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠశాలకు విద్యార్థులు వెళ్లి వచ్చేందుకు ఎలక్ట్రిక్ ఆటోను కూడా సమకూరుస్తామని తెలిపారు. మహిళలందరినీ స్వయం సహాయక సంఘాల గ్రూపులలో చేర్పించాలని డిఆర్డిఏ అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని గ్రామంలో ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. జిల్లాకు తలమానికమైన వెలుగొండ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేసి నీళ్ళు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర రావు, తహసిల్దార్ జ్వాలా నరసింహారావు , ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# సూపర్ సిక్స్ హామీల కోసం కోసంసూపర్ బడ్జెట్

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట అస్త్రం ప్రతినిధి : రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల నెరవేర్చడం కోసం సూపర్ బడ్జెట్ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందులో భాగంగా నేడు బడ్జెట్ లో సూపర్ సిక్స్ హామీలు అమలు కోసం పూర్తిస్థాయి కేటాయింపులు చేసిందనీ.బడ్జెట్ లో కూటమి సంక్షేమానికి పెద్ద పీట వేసిందనీ.బీసీల సంక్షేమానికి బడ్జెట్ లో రూ. 47,456 కోట్లు కేటాయించింది.విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ బడ్జెట్లో పాఠశాల విద్యకు 31,805 కోట్లు కేటాయింపులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి - రూ.18,848 కోట్లుడొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం - రూ.3,486 కోట్లు జల్‌జీవన్ మిషన్ - రూ.2,800 కోట్లు2025 -26 ఆర్టిక సంవత్సరం లో ఆరోగ్యం వైద్యవిద్య కు పెద్దపీట వేసి ప్రజారోగ్యం ప్రాధాన్యతను తెలిపిన ఎన్డీయే ప్రభుత్వం రూ. 19265 కోట్ల కేటాయింపు. మొత్తం బడ్జెట్ లో 5.98% గత సంవత్సరంతో పోలిస్తే రూ.805 కోట్లు (4 %) అదనం. 2023-24 తో పోలిస్తే ఏకంగా రూ. 4340 కోట్లు (29%) అదనం. మూలధన వ్యయానికి రూ. 2075 కోట్లు. 2023-24 తో పోలిస్తే రెట్టింపు, 1420 కోట్లు అదనం.తల్లికి వందన%శీ% కు 9407 కోట్లు కేటాయింపు. అన్నదాత సుఖీభవ కు 6300 కోట్లు కేటాయింపు దీపం పథకం ద్వారా లబ్ధిదారులకు 2601 కోట్లు కేటాయింపు ప్రతినెల అవతాతలకు ఇచ్చే పెన్షన్ దార్ల సంక్షేమానికి 27518 కోట్లు కేటాయింపు చేయడం జరిగింది గత ప్రభుత్వం పూర్తిగా రాష్ట్రాన్ని అధిక పాతాళానికి నెట్టి అన్ని రంగాల్లో అప్పులు చేసి అభివృద్ధి చేయకపోయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రాష్ట్ర బడ్జెట్లో మంచి కేటాయింపులు జరగడం ఇది శుభ పరిణామం రాబోయే రోజుల్లో ఇంకా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలకు ఇది నాందిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు వి.వి రమణ,పట్టణ ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు జికే నాగరాజు, ఎస్ వి రమణారెడ్డి ,ఓబీసీ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి జె చిన్నయ్య,బిజెపి నాయకులు సుబ్రమణ్యం ఆచారి పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రకాశం - బాపట్ల
ఆదివారం 2 -3-2025

# ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



కడప అస్త్రం ప్రతినిధి: ఏప్రిల్ 11న ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన పట్టణంలో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 15 వరకు ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అత్యంత చారిత్రాత్మక ప్రాశస్త్యం గల ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు మందిరంలో టీటీడీ ఈవో జే. శ్యామల రావు, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, డిఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవచ్చే ఏప్రిల్ 6నుండి ఏప్రిల్ 15వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగాజరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.ఏప్రిల్ 11న జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే అవకాశం ఉన్నందునపెద్ద సంఖ్యలో భక్తులతో పాటు అత్యంత ప్రముఖులు, ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీతారాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే మంత్రులు, ఇతర ప్రముఖులకు బస సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎలాంటి షార్ట్ సర్క్యూట్ కు అవకాశం లేకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు ముందుగానే ఎలాంటి లోటుపాట్లు లేవని, సక్రమంగా ఉన్నాయని సర్టిఫికెట్ ను విద్యుత్తు అధికారులను ఆదేశించారు. విజయవాడ, హైదరాబాద్, తమిళనాడు నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున బస్సుల ఏర్పాటు అలాగే ఉమ్మడి కడప జిల్లాల నుండి బస్సులను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కడప, రాజంపేట, రాయచోటి వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు సౌకర్యార్థం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల సందర్శనకు బస్సుల ఏర్పాటు, దర్శన సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ ను ఆదేశించారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పబ్లిక్ అడ్రెస్ సిస్టం ద్వారా కడప, రాజంపేట, ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమాచారం, ఉచిత బస్సుల సౌకర్యం పై ఎప్పటికప్పుడు సమాచారం తెలియచేయాలన్నారు. వచ్చిన భక్తులను గమ్యం స్థానాలకు సురక్షితంగా చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధంగా ఉంచాలని సంభందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, కార్డియాలజిస్టు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్కులు, ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండాఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాత్రి వేళలో కల్యాణోత్సవం జరుగుతుంది కనుక విద్యుత్ దీపాలంకరణ తో పాటు.. అత్యంత పటిష్ట చర్యలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు మాట్లాడుతూఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 06 నుంచి 15వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మార్చి చివరి నాటికి ఆలయంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, కల్యాణ వేదికను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. కడప జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. ప్రతి 15 రోజులకోసారి పనుల ప్రగతిని సమీక్షిస్తానని చెప్పారు. బ్రహ్మోత్సవాలపై ప్రచార రథాల ద్వారా కడప, అన్నమయ్య జిల్లా ప్రధాన పట్టణాలతోపాటు ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ ప్రకారం పూర్తి చేయాలని , భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని ఇంజనీరింగ్, తదితర శాఖ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కల్యాణం : ఈవో

ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా నిర్వహించే ఈ కల్యాణానికి లక్ష మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో టిటిడి అధికారులు, కడప జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.భక్తుల రద్దీ నేపథ్యంలో ఒంటిమిట్ట ఆలయం పరిసరాలు, కల్యాణ వేదిక సమీపంలో ట్రాఫిక్ , భద్రతా, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిక, స్వామివారి తలంబ్రాలు పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి నేపథ్యంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డీఏ , మెప్మా పీడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు, టూరిజం అధికారి సురేష్ , డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, ఆర్టీసీ ఆర్ ఎం ప్రసాద్ రెడ్డి, టిటిడి పిఆర్వో రవి, సమాచార శాఖ ఏడి వేణుగోపాల్ రెడ్డి, టిటిడి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాలలో వాహన సేవలు

06.04.2025 (శ్రీరామ నవమి) %-% వృషభ లగ్నంలో ఉ. 9.30 %-% 10.15 గం.ల మధ్య ధ్వజారోహణం, సా.7 గం.లకు శేష వాహనం
07-04-2025 వేణుగాన అలంకారం హంస వాహనం
08-04-2025 వటపత్రసాయి అలంకారం సింహ వాహనం
09-04-2025 నవనీతకృష్ణ అలంకారం హనుమంత వాహనం
10-04-2025 మోహినీ అలంకారం గరుడసేవ
11-04-2025 శివధనుర్భాణ అలంకారం శ్రీ సీతారాముల కల్యాణం (రాఎు 8.30 గంఎులకు), గజవాహనం.
12.-04-2025 రథోత్సవం
13-04-2025 కాళీయమర్ధన అలంకారం అశ్వవాహనం
14-04-2025 చక్రస్నానం ధ్వజావరోహణం(రాఎు 7 గంఎు)
15-04-2025 పుష్పయాగం(సాఎు 6 గంఎు).ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పటిష్ట బారికేడింగ్ ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేస్తామన్నారు.



## విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి : నేలపాటి బ్రహ్మయ్య చౌదరి

పొన్నలూరు : అస్త్రం న్యూస్: ఈ నెలలో జరగబోవు 10 వ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థిని విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని కొండపి నియోజకవర్గం టిడిపి మీడియా కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య చౌదరి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పొన్నలూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి వెంకటరావు అధ్యక్షతన శనివారం పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ మరియు ఫేర్ వెల్ నిర్వహించిన కార్యక్రమంలో బ్రహ్మయ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రతి విద్యార్థి చదువు మీద దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధిస్తేనే సమాజంలో గౌరవ ప్రతిష్టలు దక్కుతాయన్నారు. తాను ఇదే పాఠశాలలో చదివి నేడు పాఠశాలలో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు తనకు అవకాశం కల్పించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతికతను ముందుకు తీసుకెళ్తూ విద్యార్థులకు సులభతరంగా పాఠ్యాంశాలు బోధించే విధంగా చర్యలు తీసుకోవడం శుభపరిణామం అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి టెక్నాలజీని అందిపుచ్చుకొని రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తన తల్లి కీ.శే. నేలపాటి రామేశ్వరమ్మ జ్ఞాపకార్థం గత పది సంవత్సరాలుగా చేస్తున్నటువంటి అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటరావు, పిడి చిరంజీవి తోపాటు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు నిధులు కేటాయించాలి !

## బడ్జెట్లో 309 కోట్లు నిధులు కేటాయింపు !

## నిరసన వ్యక్తం చేసిన సిపిఐ మండల శాఖ




చంద్రశేఖరపురం : అస్త్రం ప్రతినిధి: రాష్ట్ర బడ్జెట్లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు 309 కోట్లు మాత్రమే నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ చంద్రశేఖరపురం పట్టణంలోని కెనరా బ్యాంక్ సెంటర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ మాట్లాడుతూ 1994 సంవత్సరంలో వెలుగొండ ప్రాజెక్టు కు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధం చేసి వెలిగొండ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని ఇప్పటికీ 31 సంవత్సరాలు గడిచిందన్నారు అనంతరం 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా రెండోసారి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు కానీ ఇప్పటికీ ప్రభుత్వాలు మారిన వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయింపులు నామమాత్రంగా కేటాయిస్తున్నారన్నారు. ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతం ఇప్పటికి త్రాగునీరు సాగునీరు కొరకు ఈ ప్రాంత ప్రజల రైతులు కరువుతో అనేక ఇబ్బందులు పడుతూ జీవనోపాధి కోసం పట్నాలకు వలసలు వెళు_న్నారని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడానికి 4000 వేల కోట్లు అవసరం అవుతాయని ప్రాజెక్టును ఇటీవల సందర్శించిన ప్రజా ప్రతినిధులు తెలిపారని అలాగే బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని తెలిపారు 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన నిధులలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం 309 కోట్లు మాత్రమే కేటాయించడంతో ఈ ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి కావాలని అన్నారు ఈ బడ్జెట్ పశ్చిమ ప్రాంత ప్రజలను రైతులను నిరాశపరిచిందన్నారు. ఈ విధముగా బడ్జెట్ కేటాయిస్తే వెలుగొండ ప్రాజెక్టు 15 సంవత్సరాలకు కూడా పూర్తి కాదన్నారు. కావున బడ్జెట్ ను పునః సమీక్షించి రెండువేల కోట్లు బడ్జెట్ కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల అభి ష్టాన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం పై ప్రకాశం జిల్లా మంత్రులు, శాసనసభ్యులు , ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో చర్చించి ఎడారిగా మారిన పశ్చిమ ప్రాంతాన్ని కరువు ప్రాంతంలో చేర్చి వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు కేటయించి పశ్చిమ ప్రాంత ప్రకాశం ప్రజల అభిష్టాన్ని నెరవేర్చాలని తెలిపారు ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జాయింట్ సెక్రెటరీ సవరం రమేష్, బందారు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు నల్లగట్ల నారాయణ, బి వెంకటయ్య, బి వెంకటేశ్వర్లు, ఎస్ పెద్దయ్య, వి అంజయ్య, షేక్ నాయబ్ రసూల్, కేశవరావు, మాధవరావు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 2 -3-2025



# తెలుగు రాష్ట్రాల ఆహ్వానిత బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

చోడవరం అస్త్రం ప్రతినిధి : ఏ.పి & తెలంగాణ తెలుగు రాష్ట్రాల బాల్ బ్యాడ్మింటన్ ఆహ్వానిత క్రీడా ఉత్సవాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమము లో పాల్గొని క్రీడలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ క్రీడలో శారీరక మానసిక ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలియజేశారు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలకు చోడవరం పుట్టినిల్లు అని తెలిపారు. ఈ కార్ర్యమంలో ఏ.వి.ఎస్.వి.ఎస్. ప్రసాద్ రావు, జొన్నాడ శ్రీను రెండు రాష్ట్రాల మ్యాచ్ రిఫరీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కె నాయుడుపాలెంలో పెన్షన్లు పంపిణీ



రోలుగుంట అస్త్రం ప్రతినిధి : రోలుగుంట మండలం కె నాయుడుపాలెం గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి ఎస్ నాగేశ్వరరావు, సచివాలయం సిబ్బంది ఎం మనోహర్,పాల్గొన్నారు.వి ఎస్ నాగేశ్వరావు మాట్లాడుతూ పెన్షన్ తీసుకునే లబ్ధిదారులకు ప్రతి నెల ఒకటో తారీఖున నేరుగా ఇంటికి ఇంటికి వెళ్లి అందజేస్తున్నామని అన్నారు.

# మేడ పైనుంచి జారిపడి వ్యక్తి మృతి

రోలుగుంట అస్త్రం ప్రతినిధి : సిహెచ్ నాగపురంలో శనివారం ఉదయం 4 గం" ఘోర ప్రమాదం జరిగింది.తల్లి వరలక్ష్మి కే డీ పేట ఎస్సై తారకేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించారు.ఎస్సై మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన మరిసా కృష్ణ 30సం"రాత్రి భోజనం చేసి మెడ పైన నిద్రించాడు. తెల్లవారుజామున 4



గంటల సమయంలో మూత్ర విసర్జన కోసం లేచి ప్రమాదవశాత్తు కాలుజారి సిమెంట్ రోడ్డు మీద పడడంతో తలకు బలమైన గాయం అవడంతో అక్కడికక్కడ మృతి చెందినట్లు తెలిపారు. ఇంటి పైన పిట్టగోడ లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు కే డీ పేట ఎస్సై తారకేశ్వరరావు గుర్తించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుదేహాన్ని పోస్టుమార్టానికి నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించారు.



# తొలి రోజే 91. 14% శాతం పెన్షన్లు పంపిణీ





పొన్నలూరు : అస్త్రం ప్రతినిధి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అవ్వ తాతల వితంతువుల, వికలాంగుల పెన్షన్ మొదటిరోజు 91.14% పంపిణీ జరిగిందని ఎంపీడీవో పి సుజాత తెలిపారు. తెల్లవారకముందే ఇంటి వద్దకే సచివాలయ సిబ్బంది అందిస్తున్నారు. మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పి. సుజాత ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి డి వరలక్ష్మి ఎన్డీఏ కూటమి నాయకుల చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం పరిధిలో 6093 పెన్షన్లు ఉండగా అందులో5, 553 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని,అయితే తొలిరోజే మండలం పరిధిలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సచివాలయ సిబ్బంది అవ్వ తాతల, వితంతువుల పెన్షన్ 91. 14% పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.







# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ

రోలుగుంట అస్త్రం ప్రతినిధి : జోగంపేట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐ సి డి ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.జోగంపేట జడ్పీ స్కూల్లో కిశోరీ బాలికలతో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శ్రీ గౌరీ,హెచ్ ఎం,సరోజినీ, సూపెర్వైజెర్ సత్య శ్రీ, సత్యవతి హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ వరకు అమరులైన మాదిగ అమరవీరుల ప్రాణ త్యాగాలు మరువలేనివని దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు అన్నారు. మార్చి ఒకటవ తేదీ మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని మెరక వీధి బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. కుల వర్గీకరణ పోరాటంలో అమరులై ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల రిజర్వేషన్ కుల గణన చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరులైన వారి కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు . ఈ కార్యక్రమంలో అరుంధతి ఉద్యోగ సంఘాల నాయకులు పెనుమాక జయరాజు, కొడమంచిలి విజయ్ కుమార్, పెద్దడ ఏసు బుజ్జి, కొడమంచిలి రమణ, చిలి ప్రసాద్, మారలపూడి అచ్చిబాబు, మల్లిపూడి కిషోర్, తదితరులు పాల్గొన్నారు. మాదిగ అమరవీరుడు సిర్ర నాగేశ్వరరావు కుమారుడు సిర్ర రాజేంద్రప్రసాద్ను దళిత సంఘాలు సత్కరించుకున్నాయి.

సామాన్యుడి ఆయుధం
# అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 2 -3-2025


# నూతన వాహన చట్టాలు కఠిన తరం: సి ఐ వరప్రసాద్



**జీకే వీధి అస్త్రం ప్రతినిధి:** నిబంధనలకు విరుద్ధంగా వాహనాల నడిపితే చర్యలు తప్పవని జీకే విది సీఐ వరప్రసాద్ హెచ్చరించారు. జీ కే వీధిలో శనివారం నూతన మోటార్ వాహనాల చట్టంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారంగా వాహనదారులు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి వెనక కూర్చున్న మరొక వ్యక్తికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ఉండాలని లేకుంటే ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే 10,000 రూపాయలు, బీమా లేకపోతే 1000 రూపాయలు ,శబ్ద పొగ కాలుష్యం చేస్తే 2000 నుంచి 4000 రూపాయలు, డేంజర్ పార్కింగ్ చేస్తే 1500 వందల నుంచి 3000 వేల రూపాయలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. అతివేగంగా నడిపితే 5000 రూపాయలు, డేంజరస్ డ్రైవింగ్ చేస్తే 10,000 రూపాయలు ,మైనర్ డ్రైవింగ్ చేస్తే వెయ్యి రూపాయలు తప్పనిసరిగా అపరాదులు చెల్లించవలసి ఉంటుందన్నారు. నిబంధనలను ఎవరు అతిక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులను రవాణా వాహనాల్లో ఎక్కిస్తే చట్టరిత్య నేరమని అలా పాల్పడిన వారికి మనిషికి 200 చొప్పున జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు నిబంధన అనుసరిస్తూ వాహనాలు నడపాలని సిఐ వరప్రసాద్ పేర్కొన్నారు.



## భేటీ బచావో -బేటి పడావోపై అవగాహన

చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి: చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం బేటి బచావో-బేటి పడావో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు లలో భాగంగా ఐ సి డి ఎస్, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదర్ ఉన్నిషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోఅంగన్వాడి సూపర్వైజర్ దేవ కృపావరం, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ లు మాట్లాడుతూ ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి అలాగే లింగ సమానత్వం లింగ వివక్షత నేరాలు గురించి, పిల్లల్ని రక్షించే చట్టం గురించి, గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా మగపిల్లలు ఆడపిల్లల్ని గౌరవించాలి. చిన్నతనం నుంచి మంచి విలువ నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని, ఆడపిల్లల పైన స్త్రీల పైన జరుగుతున్న దాడుల వారికి ఉండబడిన హక్కుల గురించి స్కూల్ పిల్లలకు వివరిస్తూ నేడు సమాజంలో ఆడపిల్లలకు జరుగుతున్నటు వంటి లింగ సమానత్వం, లింగ వివక్షతకు, హింసలకు గురి కాకుండా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను వారికి పెంపొందించుకునే విధంగా వారిలో ఆత్మశైర్యాన్ని పెంచడంతో పాటు ఈ విధంగా మీరు సిద్ధం కావాలని అన్నారు. ఇది ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజున మొక్కల నాటాలని కోరారు. అనంతరం కిషోర్ బాలికల చేత సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకబృంద%శీ%, విద్యార్థినీ విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులందరూ పారం పాండ్ లను సద్వినియోగపరచుకోవాలి




చీడికాడ అస్త్రం ప్రతినిధి : రైతులు ఫారం పాండ్ లను సద్వినియోగపరుచుకోవాలని మండల ప్రత్యేక అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి సూచించారు.చీడికాడమండలంలోని జి కొత్తపల్లిలో మండల ప్రత్యేక అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి మండల అభివృద్ధి అధికారి వి హేమ సుందర్రావు, గ్రామ సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ ఉపాది హామీపథకం ఏపీఓ అల్లు గంగనాయుడు కార్యదర్శి పి గోపి ఫీల్డ్ అసిస్టెంట్ సరోజిని ఫారం పాండు (సిరి కుంట)లను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని వ్యక్తిగతంగా లబ్ధి పొందే విధంగా స్పిక్పిట్ ఇంకుడు గుంతలు ఆర్టికల్చర్ రైతులందరూ ఫారం పాండు (సిరి కుంట )లను వినియోగించుకోవాలని సూచించారు.అయితే మండలంలో 245 ఇంకుడు గుంతలు మంజూరు అయ్యాయని, ప్రతి ఇంకుడు గుంతకు 6000 ఇవ్వడం జరుగుతుందని,అలాగే ఈ మండలంలో ఫారం పాండ్లు (సిరి కుంట) కింద ప్రతి పంచాయతీలో 10 టార్గెట్గా తీసుకొని మొత్తం 230 టార్గెట్ జరిగిందన్నారు. ఈ మండలంలో 125 కొత్తగా గుర్తించడం జరిగిందని,ఇప్పటికీ 15 పూర్తిచేయడం జరిగిందని, ప్రతి రైతువినియోగించు కోవాలని దీంతో పాటుగా భూగర్భ జలాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు.



## బత్తిరి రవిప్రసాద్ కు ఘన సన్మానం

అల్లూరి జిల్లా, అరకువ్యాలీ, అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా నూతనంగా నియమితులైన హుకుంపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తిరి రవిప్రసాద్ కు అరకు ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అరకు ఎమ్మెల్యే ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లాఉపాధ్యక్షుడుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కు రవిప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో భాగంగా ఆయనను అభినందిస్తూ దుశాల్వతో ఘన సన్మానం చేసి జిల్లాలో పార్టీ మరింతా బలోపేతం కోసం కృషి చేయాలని. ఎమ్మెల్యే సూచించారు.ఈ సన్మాన కార్యక్రమంలో హుకుంపేట మండలం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి అనిల్,అరకు అసెంబ్లీ నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రేగం శివ రామకృష్ణ,హుకుంపేట సర్పంచ్ వెంకట పూర్ణిమ, అరకు అసెంబ్లీ నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బత్తిరి చరణ్ తేజ,రేగం ప్రవీణ్ కుమార్,నాగేశ్వరరావు,పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు



జీ కే వీధి అస్త్రం ప్రతినిధి : జీకే వీధి మండలంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ సూచనలు ప్రకారముగా మిషన్ శక్తి కింద మార్చ్ 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మార్చ్ 1న ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ , జీకేవీధి పరిధిలో సిడిపిఓ ఆధ్వర్యంలో, జీకేవీధి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఆడపిల్లలు ఉన్న తల్లులచేత మొక్కలను నాటించారు.మహిళలు,అమ్మాయులహక్కులు, సమానత్వం, సాధికారతను తెలియచేసే విధంగా మహిళాదినోత్సవం జరిపిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ రామలక్ష్మి,వలసమ్మ, కృష్ణకుమారి, మహిళా సంరక్షణ కార్యదర్శి, అంగన్వాడి సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు కిశోరబాలికలు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఆడపిల్లల తల్లులతో మొక్కలు నాటించటం, ఆడపిల్లలు పుట్టిన రోజులను జరిపారు.

# పింఛన్ పంపిణిలో మారేడుమిల్లి జిల్లాలో ఫస్ట్

### 76 క్లస్టర్లలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణి

### ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ పింఛన్ పంపిణి పరిశీలన

అల్లూరి జిల్లా,మారేడుమిల్లి, అస్త్రం ప్రతినిధి : ఫిబ్రవరి నెల ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పంపిణి కార్యక్రమం మండలంలో విజయవంతం అయ్యిందని మండల పరిషద్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. 98.5% పింఛన్లు పంపిణి చేసి జిల్లాలో మారేడుమిల్లి మండలం ప్రథమస్థానంలో నిలిచిందని, వరుసగా ఐదవ సారికూడా మారేడుమిల్లి మండలం పింఛను పంపిణీలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడంతో ప్రజా ప్రతినిధులు ఎంపీడీఓని, సిబ్బందిని అభినందించారు. మండలంలో ఉన్న ఎనిమిది గ్రామ పంచాయతీ పరిధిలో 76 క్లస్టర్లు గాను 1935 పింఛన్ లబ్దిదారులు ఉన్నారని, ప్రభుత్వం ఫిబ్రవరి నెలకు గాను 80 లక్షల 32 వేల ఐదు వందల రూపాయిలు నగదు జమచేయగా సిబ్బంది లబ్దిదారుల ఇంటికి వెళ్లి పారదర్శకంగా పింఛన్ బట్వాడా చేశారన్నారు.

పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్

మండలంలో పలు గ్రామాలలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని ఆకస్మికంగా ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ పరిశీలించారు. సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ పింఛను బట్వాడాకు సంబంధించి తాను వ్యక్తిగతంగా లబ్దికారుల ఇంటికి వెళ్లి సిబ్బంది తీరుపై ఆరాతీయగా వృద్దులు, దివ్యంగులు, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేసారన్నారు. మారేడుమిల్లి పంచాయతీలో దివ్యానంగుడైన మట్ల పార్ధసారథి రెడ్డి ఇంటికి వెళ్లి ఎంపీడీఓ పింఛన్ బట్వాడా కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి పెయ్యల విజయకుమార్, ఇంజనీరింగ్ సహాయకులు దూడ ప్రియాంక పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు



అల్లూరి జిల్లా,మారేడుమిల్లి, అస్త్రం ప్రతినిధి : ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ ప్రశాంతవాతావరణంలో జరుగుతున్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు శనివారం ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, తాసిల్దార్ బాలాజీ ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల సంక్షేమ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణపై అరా తీశారు. సందర్భంగా తరగతి గదులు, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్తు తదితర వసతులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ నెల 15 తారీఖు వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. సత్యనారాయణ, సీనియర్ సహాయకులు ఆనంద్ పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు నిలిపి వేయాలి: పెసా కమిటీ అధ్యక్షులు కంట పైడీ రాజు డిమాండ్



**అనంతగిరి, అస్త్రం ప్రతినిధి :** అనంతగిరి మండలం పరిధిలో గల కాశీపట్నం పంచాయితీ కేంద్రంలో జిసిసి గోడౌన్ సమీపంలో గల గ్రామకంఠంలో గిరిజనేతరుల అక్రమంగా నిర్మాణం చేపడుతున్న కట్టడాలను నిలిపి వేయాలని స్థానిక పంచాయతీ పెసా అధ్యక్ష, కార్యదర్శులు కంట పైడి రాజు,పుల్ల బోయిన రాంబాబు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు,పిర్యాదు అనంతరం అక్రమ కట్టడాలను మండల ఆర్.ఐ జగ్గయ్యమ్మ,వి.ఆర్.ఒ అనీల్ రెవెన్యూ అధికారులు,పీసా కమిటీ సభ్యులు గ్రామస్తులతో కలిసి పరిశీలించారు,అనంతరం రెవిన్యూ సిబ్బంది మాట్లాడుతూ..సమగ్ర నివేదికను తహసీల్దార్ కు ఇవ్వనున్నట్టు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాశీపట్నం పెసా అధ్యక్షుడు కంట పైడీరాజు,కార్యదర్శి పుల్ల బోయిన రాంబాబు, గిరిజన సంఘం నాయకులు కాకర సింగులు,అప్పలరాజు,గ్రామస్తులు పాల్గొన్నారు.

8

సామాన్యుడి ఆయుధం
# అస్త్రం
ప్రజల
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం 2 -3-2025

# నిషేధిత గుట్కా ,ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం





ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రం లో శనివారం జరిగేవారపు సంతలో జిల్లా విజిలెన్స్ మెంబర్ సోనియా ప్రసన్నకుమార్, మండల పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఆధ్వర్యంలో భారీ మొత్తంలో నిషేధిత గుట్కాలు, ఒరిస్సా నుండి దిగుమతి చేసినఎటువంటి ముద్రణ లేని ( మట్టి)బట్టల సబ్బులు, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు అధిక మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ మెంబర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్లాస్టిక్ కవర్లు నిశిత గుట్కాలు పై వారపు సంతలో అవగాహన కల్పించినప్పటికీ గత పంచాయతీ కార్యదర్శి ద్వారా జరిమానులు విధించినప్పటికీ వ్యాపారస్తుల తీరు మారటం లేదని ఆయన ఖైనులు గుట్కాలకు యువత బానిసలై ఆరోగ్యం చిందరవందరంగా తయారవుతుందని ఆయన నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వలన పర్యావరణకి పెను ముప్పు పొంచి ఉందన్నారు. ప్లాస్టిక్ కవర్లు వలన మూగజీవులు ఆహారంగా తీసుకోవడం వలన మూగజీవులు బక్క చిక్కి చనిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం మండల స్థాయి అధికారులు రాజకీయ నాయకులు ముందుకు వచ్చి వ్యాపారస్తులకు కొనుగోలుదారులకు అవగాహన కల్పించక పోతే ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు.మట్టి సబ్బు లు గుట్కాలు ఖైనుల పంచాయితి కార్యదర్శికి అప్పగించినట్లు ఆయన అన్నారు.అలాగే వ్యాపారస్తులకు దానిపై అవగాహన కల్పించి వచ్చే వారం మరల సంతలో తీసుకోని వస్తె భారీ జరిమానా లు విధించటం జరుగు తుందన్ని హెచ్చరించివిడిచి పెట్టరు.ఈ కార్యక్రమంలోఅల్లూరి మండల వినియోగదారుల సేవా సంఘ సభ్యులునాగ భూషణ్ మోహన్ గాసిరం దొర పూర్ణ పంచాయతీ కార్లయ వారి పారిశుద్ధ్య కార్మికులుగోబురు నింది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### సహనానికి ప్రతిరూపం మహిళ

### ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.సంతోష్ కుమారి



అనంతగిరి, అస్త్రం ప్రతినిధి: సహనానికి ప్రతిరూపం మహిళ అని, మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతీరోజు కొనసాగించాలని అనంతగిరి మండలం మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్ సంతోష్ కుమారి అన్నారు. అనంతగిరి మండలంలోని చిలకలగెడ్డ సెక్టర్ లోని కొత్తూరు గ్రామం నందు ఎనిమిదో తారీకు వరకు జరిగే మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఐసిడిఎస్ మహిళా ఉద్యోగులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు ఏసీడీపీఓ సంతోషి కుమారి,అదనపు సిడిపిఓ అచ్యుతాంబ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళ ఉద్యోగులంతా కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తూరు అంగన్వాడి కేంద్రంలోని పాప పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కస్తూరిబాయి విద్యాలయంలో పాఠశాల విద్యార్థినిలతో సాంస్కృతిక దింసా నృత్యం కోలాహలంగా మహిళా ఉద్యోగులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. కిషోర్ బాలికలచే కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన




దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతపై వెలుగు, వ్యవసాయ సిబ్బందికి ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం మీద మండలంలోని ఉన్న రైతులు అందరికీ అవగాహన కల్పించాలని, క్రిమిసంహారక మందులు వాడటం తగ్గించాలని అన్నారు. మన చుట్టూ మన గ్రామాల్లో ఉండే సహజ వనరు సద్వినియోగం చేసుకొని తద్వారా మంచి ఫలితాలు, మంచి ఆరోగ్యకరమైన పంట దిగుబడును పొందవచ్చు అన్నారు. మండలంలోని ఒక గ్రామాన్ని ఎంచుకొని, అలా ఎంచుకున్న గ్రామంలో పూర్తిగా ప్రకృతి వ్యవసాయం, ఆ గ్రామం నుండి రైతులు అందరిచే చేయించే విధంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వెలుగు ఏపీఎం ఎస్ ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్, జడ్పీఎన్ఎఫ్ సిబ్బందికి, వెలుగు సిబ్బందికి, వ్యవసాయ సిబ్బందికి సూచించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

కొయ్యూరు. అస్త్రం ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారం రోజుల పాటు ప్రతి రోజూ మహిళా దినోత్సవ వేడుకలు చేయమని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నారు,లబ్ధిదారులు బాలికల తో కేంద్రాల్లో మొక్కలు నాటటం ,బర్త్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కంటారం సెక్టార్ లో ఆడాకుల కార్యకర్త కు సీమంతం కార్యక్రమము చేశారు.డౌనూర్ పి. హెచ్.సి.(తల్లులు పాలిచ్చి గదిని )ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ లు సునీత,బాలామని,మహా లక్ష్మి ,బీసీ శేఖర్ వైద్యాధికారి లలిత, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెనుగుపూడిలో ఇరువురి మధ్య ఘర్షణ : ఒకరిపై దాడి

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ అల్లం కాసులమ్మ భర్త వెంకునాయుడుపై అదే గ్రామానికి చెందిన కాటిపాము ఆనంద్ శనివారం కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో వెంకునాయుడు తలపై గాయం తలగడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. గాయపడిన వెంకునాయుడు ని అతని బంధువులు దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం కె.కోటపాడు సిహెచ్సికి తరలించారు. దీనికి సంబంధించి బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. తెనుగుపూడి ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ఫేర్ వెల్ పార్టీకి పిల్లల నుంచి ఉపాధ్యాయులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారంటూ మండల విద్యాశాఖాధికారికి ఆనంద్ ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై ఆనంద్ ను అడగడానికి వెళ్లిన తనను అతని తండ్రి పట్టుకోగా ఆనంద్ కత్తితో దాడి చేశాడని తలపై గాయంతగిలిన వెంకునాయుడు విలేకరులకు తెలిపారు. కాగా ఇదే విషయమై ఆనంద్ వద్ద ప్రస్తావించగా ఫైర్వెల్ పార్టీకి విద్యార్థుల నుంచి ఉపాధ్యాయులు డబ్బులు వసూలు చేశారని ఎంఈఓకి ఫిర్యాదు చేశానన్న అక్కసుతో వెంకునాయుడు తనపై రెండు సార్లు దాడి చేసి కొట్టాడని, కత్తిపట్టుకుని జీడితోట పనికి వెళుతున్న సమయంలో తనపై దాడి జరిగిన సమయంలో కత్తిపిడి అతని తలపై తగిలిందే తప్ప అతనిపై తాను దాడి చెయ్యలేదన్నారు. కాగా ఈ విషయమై ఎస్ఐ టి. మల్లేశ్వరరావు వద్ద ప్రస్తావించగా తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదన్నారు.



## గౌరీ దేవికి విశేష పుష్పాలంకరణ



చోడవరం అస్త్రం ప్రతినిధి: అనకాపల్లి జిల్లా చోడవరం కేంద్రంలో గల గౌరీశ్వర స్వామి గౌరీ పార్వతి దేవి కె విశేష పుష్పాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.2025 కళ్యాణ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉత్సవ ముగింపు సందర్భంగా సాయంత్రం స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి శ్రీ గౌరిపార్వతి దేవి అమ్మవారికి విశేష పుష్ప అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వేదిక పై రోషన్ లాల్ ఆర్కెస్ట్రా సినీ నటి అంజలి సినీ డైరెక్టర్ వశిష్ఠ జబర్దస్త్ శాంతికుమార్ టీవీ సీరియల్ నటి గీత సన్మాన సత్కారములు అనంతరం ఉయ్యాల సేవ తో ఉత్సవాలు ముగుస్తాయనీ భక్తులందరూ పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసినదిగా ఉత్సవ కమిటీ కోరారు.

## ఆస్పత్రి ఆవరణలో కొట్లాట ఒకరికి గాయాలు

### పోలీసులకు సమాచారం ఇచ్చిన వైద్యులు




చోడవరం అస్త్రం ప్రతినిధి: చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో శనివారం కొట్లాట జరిగింది. ఈ ఘర్షణలో ఒకరికి గాయాలు కాగా ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.చీడికాడ మండలం బైలుపూడి గ్రామానికి చెందిన జి సూర్యనారాయణ అనే వ్యక్తి చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చి ఆసుపత్రిలో ఓపి చీటీ రాయించుకొని డాక్టర్ చే పరీక్షించుకొని వెళుతున్న సమయంలో హాస్పిటల్ ఆవరణలో ఆ వ్యక్తిపై బయలు పూడి గ్రామస్తులే దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన సీసీటీవీ కెమెరాల్లో నమోదయింది. హాస్పిటల్ సిబ్బంది చోడవరం సిఐ కి ఫోన్ చేసి సమాచారం అందించారు. అయితే ఈ సంఘటనపై చీడికాడ పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాలు ఫిర్యాదు చేసినట్లు ఆ సంఘటనపై చీడికాడ ఎస్సై బి సంతోష్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.



## రైతుల్లో నిరాశ నింపిన కూటమి ప్రభుత్వం

### సంయుక్త కిసాన్ మోర్చా కమిటీ

చోడవరం అస్త్రం ప్రతినిధి : కూటమి ప్రభుత్వం రైతుల్లో నిరాశ నింపి మొండి చేయి చూపి నిలువునా ముంచిందని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆరోపిస్తోంది ఏపీ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షతన జరిపిన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు పెద్దపీట వేస్తామని చెప్పి, గెలిచిన తర్వాత ఒడ్డు దాటాక బోడి మల్లన్నచందంగా అన్నదాతను నిలువునా మోసం చేసిందని రెడ్డిపల్లి ఆరోపించారు. చెరుకు రైతులకు పూర్తిగా నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పాటు చేశారు అని అన్నారు. జిల్లాలో మూడు సుగర్ ఫ్యాక్టరీలు మూతబడి,ఒక చోడవరం షుగర్ ఫ్యాక్టరీ మాత్రమే క్రషింగ్ చేస్తూ కార్మికులకు కర్షకులకు అండగా ఉందన్నారు. ఈ ఏడాది క్రషింగ్ సీజన్లో నిరంతరంగా సుమారు 30 సార్లు పైన చెరకు గానుగాట నిలిపి వేసి, చెరకు రైతు వెన్ను విరుస్తున్నారు అని తెలియజేశారు. కేవలం రాష్ట్ర బడ్జెట్లో రైతులకు పెద్దపీట వేస్తామని, సహకార చక్కెర ఫ్యాక్టరీలకు బడ్జెట్ కేటాయించకుండా రైతులను నిరాశపరచడం కుటమి ప్రభుత్వానికే చెల్లిందని తెలిపారు. రానున్న కాలంలో అధికార ప్రభుత్వానికి రైతులు, కార్మికులు బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సత్యనారాయణ, నాయుడు బాబు, రైతు సంఘం నేతలుపాల్గొన్నారు.

